RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 168 | జులై 19 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| Nizamabad | Vol: 03 | Vol: 168 | July 19 Sunday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


కులవృత్తులను ప్రోత్సహించడమే ధ్యేయం

2

## తుంగభద్ర కమిటీ 27

# తొలిసమావేశం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు ఎదుర్కొంటున్న వివిధ నీటి సమస్యలపై సమగ్ర అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైపవర్ కమిటీ తొలి సమావేశం ఈ నెల 27న ఢిల్లీలోని కేంద్ర జలసంఘం కార్యాలయంలో జరగనుంది. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో గత నెలలో ముగ్గురు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతినిధులు భేటీ అయిన సందర్భంగా ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా, అందుకు అనుగుణంగానే ఈనెల 11న కేంద్ర జల్‌శక్తి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సీడబ్ల్యూసీ సభ్యుడు యోగేష్ పైథంకర్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీలో మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో పాటు తుంగభద్ర బోర్డు కార్యదర్శి ఆస్మా ఖాతూన్

# భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర

## ‘విక్రమ్-1’ రాకెట్ ప్రయోగం విజయవంతం




**శ్రీహరికోట జనసంఘర్షణ**

భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర లిఖిస్తూ, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్పేస్‌టెక్ స్టార్టప్ ‘స్కైరూట్ ఏరోస్పేస్’ రూపొందించిన ‘విక్రమ్-1’ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు ఈ చారిత్రాత్మక ప్రయోగం సాకారమైంది. వాస్తవానికి ఉదయం 11:30 గంటలకే ఈ రాకెట్‌ను ప్రయోగించాల్సి ఉన్నప్పటికీ, ఇంధన ప్రక్రియలో స్వల్ప సాంకేతిక లోపం తలెత్తింది. అయితే, ఇస్రో శాస్త్రవేత్తలు కేవలం 35 నిమిషాల వ్యవధిలోనే ఆ సమస్యను గుర్తించి, విజయవంతంగా సరిదిద్ది రాకెట్‌ను నింగిలోకి పంపారు. ప్రభుత్వ రంగ సంస్థలతో సమానంగా దేశీయ ప్రైవేటు రంగానికి కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం ఉందని ఈ విజయం ప్రపంచానికి చాటిచెప్పింది. ‘మిషన్ ఆగమన్’ పేరుతో చేపట్టిన ఈ ప్రయోగంలో భాగంగా పలు ప్రత్యేక పేలోడ్‌లను అంతరిక్షంలోకి పంపారు. ఇందులో ప్రధానంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వహస్తాలతో ‘వందేమాతరం’

➢ మిగతా 2వ పేజిలో..

# అమానవీయం

## వివస్త్రను చేసి నడిరోడ్డుపై దాడి.. నీటి సరఫరా వివాదమే కారణం

**గుంటూరు జనసంఘర్షణ**

గుంటూరు నగరంలోని కృష్ణబాబు కాలనీలో నీటి సరఫరా వివాదం కారణంగా ఓ మహిళపై ఓ పార్టీ స్థానిక నాయకుడు, అతని అనుచరులు అత్యంత అమానవీయంగా దాడికి తెగబడ్డారు. ఇంటి పైప్‌లైన్ మోటారు తొలగింపు విషయమై టీడీపీ 21వ డివిజన్ కార్యదర్శి మల్లెల వెంకట రమణమూర్తికి, బాధితురాలికి మధ్య బుధవారం సాయంత్రం వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో రమణమూర్తి బెదిరింపులకు గురిచేయడంతో బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లినప్పటికీ, బందోబస్తు కారణాల వల్ల పోలీసులు అందుబాటులో లేకపోవడంతో ఆమె తిరిగి ఇంటికి చేరుకుంది. తాము పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన విషయం తెలుసుకున్న రమణమూర్తి, అతని సోదరి (ట్రాన్స్‌జెండర్ మాధవి) మరియు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రాత్రి బాధితురాలి ఇంటిపై మూకుమ్మడిగా దాడికి దిగారు. బాధితురాలిని, ఆమెను అడ్డుకోబోయిన కుటుంబ సభ్యులను నడిరోడ్డుపైకి లాగి కాళ్లతో తొక్కుతూ విచక్షణారహితంగా కొట్టారు. అంతటితో ఆగకుండా బాధితురాలి దుస్తులు చించేసి, పూర్తిగా వివస్త్రను చేసి నడిరోడ్డుపై సుమారు పది నిమిషాల పాటు తీవ్రంగా అవమానిస్తూ దౌర్జన్యానికి పాల్పడ్డారు. బాధితురాలు ఎంతగా వేడుకున్నా వదలకుండా దాడిని కొనసాగించగా, చివరికి స్థానిక మహిళలు జోక్యం చేసుకుని ఆమెకు దుస్తులు అందించి రక్షించారు.

ఈ ఘోరమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు స్పందించిన నగరంపాలెం పోలీసులు మల్లెల వెంకట రమణమూర్తితో పాటు మొత్తం తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి, వారిని అదుపులోకి తీసుకున్నారు. మహిళల భద్రత, గౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదని స్పష్టం చేస్తూ గుంటూరు

## బాణాసంచా ఫ్యాక్టరీలో

# పేలుడు 8 మంది మృతి

**అహ్మదాబాద్ జనసంఘర్షణ**

గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరం రామోల్-గత్రాడ్ రోడ్డులో ఉన్న ఒక బాణసంచా కర్మాగారంలో శనివారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ధాటికి సంభవించిన తీవ్రమైన పేలుడు శబ్దం

# ఆహార కల్తీని అరికట్టాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణలో ఆహార పదార్థాలు, ఔషధాల కల్తీని పూర్తిగా అరికట్టి ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా సరికొత్త, అత్యంత కఠినమైన చట్టాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో డీజీపీ జితేందర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి ఆయన కల్తీల నియంత్రణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కూరగాయలు, ఆకుకూరలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు, పండ్లను త్వరగా మగ్గబెట్టేందుకు విచ్చలవిడిగా వాడుతున్న ప్రమాదకర రసాయనాల వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. పంటల్లో పురుగు మందులు, ఎరువుల మోతాదు పెరిగిపోవడం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో మన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని, విదేశాలు వాటిని తిరస్కరిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో సేంద్రియ (ఆర్గానిక్) ఉత్పత్తుల పేరుతో భారీ ధరలకు విక్రయిస్తున్నారని, అయితే అవి నిజంగా సేంద్రియ పద్ధతిలో పండించినవేనా అని నిర్ధారించే సరైన వ్యవస్థలు అందుబాటులో లేవని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కల్తీలను సమర్థవంతంగా నిరోధిస్తున్న వివిధ ప్రపంచ దేశాల చట్టాలు, విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని

➢ మిగతా 2వ పేజిలో..

# ఆహార కల్తీని అరికట్టాలి

**మొదటిపేజీ తరువాయి..** అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతిపాదిత 'తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టం' బిల్లుపై శాసనసభలో కూలంకషంగా చర్చించడంతో పాటు, ప్రజల నుంచి కూడా అభిప్రాయాలను సేకరించిన తర్వాతే తుది రూపం ఇవ్వాలని స్పష్టం చేశారు.

కల్తీలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా ఒక ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తేవాలని, అక్రమాలను వెలుగులోకి తెచ్చే విజిల్‌బ్లోయర్ల వ్యవస్థను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కొత్త కఠిన నిబంధనలను ఒకేసారి కాకుండా, ప్రాథమికంగా 'క్యూఆర్' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసి, అక్కడ వచ్చే లోటుపాట్లను సరిదిద్దుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని స్పష్టం చేశారు. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక ల్యాబ్‌లు, ధ్రువీకరణ వ్యవస్థలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కల్తీలకు పాల్పడే వారిపై ఇకనుంచి ఎలాంటి రాజీ లేకుండా ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరించింది.

# తుంగభద్ర కమిటీ 27
# తొలిసమావేశం

**మొదటిపేజీ తరువాయి..** సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ (బచావత్ ట్రిబ్యునల్) అవార్డుకు లోబడి, ఈ అంతర్రాష్ట్ర నీటి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆరు నెలల్లోగా నివేదిక సమర్పించాల్సిందిగా కేంద్రం ఈ కమిటీని ఆదేశించింది. ఇందులో భాగంగా ముఖ్యంగా రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) కింద చారిత్రక నీటి వినియోగం, ప్రస్తుత నిర్వహణ ఇబ్బందులపై కమిటీ అధ్యయనం చేయనుంది. అలాగే తుంగభద్ర డ్యామ్‌లో పేరుకుపోయిన పూడిక వల్ల తగ్గిన నీటి నిల్వ సామర్థ్యం, దానివల్ల సాగు, తాగునీటి సరఫరా మరియు విద్యుత్ ఉత్పత్తిపై పడుతున్న ప్రభావాలను పరిశీలిస్తారు. డ్యామ్ భద్రత, వరద నియంత్రణ చర్యలతో పాటు భవిష్యత్తులో పూడిక చేరకుండా తీసుకోవాల్సిన సాంకేతిక, ఆర్థిక పరమైన అంశాలపై కూడా దృష్టి సారిస్తారు. ఈ పూడికతీత ప్రయోజనాలతో పాటు, ఆర్డీఎస్‌కు నీటి లభ్యత భరోసా కల్పించేందుకు తుంగభద్ర డ్యామ్ దిగువన ప్రత్యామ్నాయంగా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించాలా లేదా అనే సాధ్యాసాధ్యాలను కమిటీ బేరీజు వేయనుంది. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన అంతర్రాష్ట్ర, సామాజిక, పర్యావరణ మరియు న్యాయపరమైన చిక్కులను విశ్లేషించి, ట్రిబ్యునల్ తీర్పుల ప్రకారం రాష్ట్రాల వాటా మేరకు నీరు అందేలా ప్రణాళికలు రూపొందిస్తారు. ఈ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైతే సబ్ కమిటీలను ఏర్పాటు చేసుకునే అధికారాలను కూడా కేంద్రం ఈ హైపవర్ కమిటీకి కల్పించింది.

## స్కైరూట్ మన టీ హబ్‌లోనే పుట్టింది

### విక్రమ్ విజయవంతంపై కెటిఆర్ అభినందనలు

**హైదరాబాద్ :** టి హబ్ వేదికగా ఏర్పడ్డ స్కైరూట్ సంస్థ శ్రీహరికోటలో చేపట్టిన విక్రమ్-1 రాకెట్ ప్రయోగ విజయవంతం కావడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్ సరూర్ నగర్‌లో తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. టీ హబ్‌లో పురుడు పోసుకున్న కంపెనీ పేరు స్కైరూట్. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏండ్లు అయింది. ఇవాళ భారతదేశ చరిత్రలో ఒక ప్రైవేట్ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపిన ఆ కంపెనీ మన టీహబ్ నుంచే వచ్చిందన్నారు. ఇవాళ ఉదయమే ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. ఈ రోజు శ్రీహరికోట నుంచి ప్రైవేట్ రాకెట్‌ను పంపిన స్కైరూట్ కంపెనీకి చప్పట్లతో అభినందనలు తెలుపాలని కేటీఆర్ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. ఇస్రో నుండి తొలిసారి ప్రైవేట్ రాకెట్ ప్రయోగం సక్సెస్ అవడంతో స్కైరూట్ కంట్రోల్ సెంటర్‌లో సంబురాలు చేసుకుంటున్నారు.

## 21న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

### ఏర్పాట్లపై అధికారులతో తలసాని సమీక్ష

**హైదరాబాద్, :** ఈ నెల 21న నిర్వహించనున్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం, 22న జరగనున్న రథోత్సవం సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏర్పాట్లపై చర్చించారు. ఈ వేడుకలకు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని వెల్లడించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ప్రజలు సంతోషంగా జరుపుకునే వేడుకకు ఆంక్షలు పెట్టి ఇబ్బందులు పెట్టొద్దని అధికారులకు స్పష్టం చేశారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని, నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. భక్తులు తోపులాటకు గురికాకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రథోత్సవం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పరిసరాలలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, డీసీ సుజాత, వాటర్ వర్క్స్ జీఎం సతీష్, ఎలక్ట్రికల్ డీఈ కిషోర్, ఆర్ అండ్ బి డీఈ మనోహర్, లా అండ్ ఆర్డర్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా ఫ్యాక్టరీలో
# పేలుడు 8 మంది మృతి

**మొదటిపేజీ తరువాయి..** దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించడంతో స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి, భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం పాలవగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న సహాయక సిబ్బంది క్షతగాత్రులను రక్షించి, వారిలో నలుగురిని ఎల్జీ ఆస్పత్రికి, మరో ముగ్గురిని అసర్వా సివిల్ ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. వస్త్రాల్ ప్రాంతంలోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) శిబిరం వెనుక భాగంలోనే ఈ ఫ్యాక్టరీ ఉండటంతో, పేలుడు శబ్దం విన్న వెంటనే ఆర్ఏఎఫ్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక బృందాలు రాకముందే వారు రంగంలోకి దిగి శిథిలాల కింద చిక్కుకున్న బాధితులను వెలికితీస్తూ ప్రాథమిక సహాయక చర్యలు చేపట్టారు. ఆ తర్వాత ఐదు అగ్నిమాపక వాహనాలతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు, సదరు బాణసంచా కర్మాగారానికి ఎలాంటి అనుమతులు లేవని, నిబంధనలకు విరుద్ధంగా దీనిని నడుపుతున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘోర ప్రమాదం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు తన గాఢ సాంతపాన్ని ప్రకటించారు. బాధితులకు కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తూ.. మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, అలాగే తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు రూ. 50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

## భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో
# సరికొత్త చరిత్ర

**మొదటిపేజీ తరువాయి.** అని రాసిన ప్రత్యేక పోస్ట్‌కార్డుతో పాటు ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, వ్యోమగాములు పంపిన చేతిరాత పోస్ట్‌కార్డులను ఒక ప్రత్యేక బాక్స్‌లో ఉంచి పంపారు. అలాగే సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహానుభావుల సూక్ష్మరూపాలు చెక్కిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ చిన్న ప్రతిరూపాన్ని కూడా నింగిలోకి తీసుకెళ్లారు. వీటితో పాటు గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్ట్ వంటి సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లను, స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా ప్రయోగించారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును పరీక్షించి, భవిష్యత్తులో వాణిజ్య ప్రయోగాలకు అవసరమైన కీలక సమాచారాన్ని సేకరించనున్నారు.

సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తు ఉన్న విక్రమ్-1 రాకెట్‌ను పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారు చేశారు. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్, దాదాపు 350 కిలోల బరువున్న చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లో-ఎర్త్ ఆర్బిట్ (ఎల్ఈఓ) లోకి ప్రవేశపెట్టగలదు. 2022లో 'విక్రమ్-ఎస్' ద్వారా సబ్‌ఆర్బిటల్ ప్రయోగాన్ని విజయవంతం చేసిన స్కైరూట్, ఇప్పుడు విక్రమ్-1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగాన్ని పూర్తి చేసి మరో మైలురాయిని అందుకుంది. ఈ అపూర్వ ఘట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోట ఇస్రో గ్యాలరీ నుండి ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొని ప్రైవేట్ రంగంలో సాధించిన ఈ అద్భుత విజయానికి హర్షం వ్యక్తం చేశారు.

# పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ పరామర్శ

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

**హైదరాబాద్, :** కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను కలిసిన ఆయన.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి సర్జరీ చేసింది.

# అమానవీయం

**మొదటిపేజీ తరువాయి..** పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి నిందితుడైన వెంకట రమణమూర్తిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, మరోవైపు ఈ వ్యవహారం రాజకీయంగా పెద్దది కాకముందే సద్దుమణిగేలా చూసేందుకు, బాధితురాలితో రాజీ కుదిర్చేందుకు కొందరు స్థానిక నేతలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంలో తాత్సారం చేయవద్దని స్థానికులు డిమాండ్ చేస్తుండగా, ఈ దారుణంపై హోం మంత్రి మరియు మహిళా కమిషన్ తక్షణమే స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# కులవృత్తులను ప్రోత్సహించడమే ధ్యేయం

**హైదరాబాద్**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు గ్రామీణ కులవృత్తులను ప్రోత్సహించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం పక్కన గల మైదానంలో 'బోనాలు-చేతివృత్తుల మేళా' వైభవంగా కొనసాగుతోంది. ఈ నెల 16 నుండి 26వ తేదీ వరకు నిర్వహించే ఈ ప్రదర్శన మరియు విక్రయాల మేళాను ప్రజలు పెద్ద ఎత్తున సందర్శిస్తున్నారు. ఈ మేళాలో చేనేత, హస్తకళలు, మట్టి కళలు, చెక్క బొమ్మలు వంటి సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ, గ్రామీణ కళాకారుల ప్రతిభకు తగిన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవనోపాధిని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

ఈ ప్రదర్శనలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 60 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో కుమ్మరులు తయారు చేసిన మట్టిపాత్రలు, బోనాల పండుగకు ఉపయోగించే ప్రత్యేక బోనం కుండలు, గౌడ కులస్థుల ఆధ్వర్యంలో 'నీరా' స్టాల్, మేదరి వారు రూపొందించిన వెదురు వస్తువులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. వీటితో పాటు పోచంపల్లి-ఇక్కత్, గద్వాల్, నారాయణపేట్ సంప్రదాయ చేనేత వస్త్రాలు, పూసల సామాగ్రి, మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన స్వగృహ ఫుడ్స్, తెలంగాణ సంప్రదాయ వంటకాలు మరియు మత్స్యకారుల ప్రత్యేక చేపల వంటకాల స్టాల్స్ ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కళాకారులు తయారు చేసిన ఈ ఉత్పత్తులన్నీ వినియోగదారులకు ఎంతో సరసమైన ధరలకే లభ్యమవుతుండటం విశేషం.

ఈ మేళా ప్రాధాన్యతను వివరిస్తూ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 'వోకల్ ఫర్ లోకల్' స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్థానిక ఉత్పత్తులను ఆదరించాలని పిలుపునిచ్చారు. మన సంప్రదాయ కళలను నేటి తరానికి పరిచయం చేస్తూ భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కళాకారుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్ రంగాల్లో వారికి అండగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు కొనసాగే ఈ మేళాకు ప్రభుత్వం ఉచిత ప్రవేశాన్ని కల్పించింది. 'మన కళలు, మన చేతివృత్తులు - మన సంపద' అనే భావనతో ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి హస్తకళల ఉత్పత్తులను కొనుగోలు చేసి గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# సీఎం హర్షం

భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం కావడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుండి నింగిలోకి దూసుకెళ్లిన ఈ రాకెట్‌ను హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చారిత్రాత్మక విజయంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి, "హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్" అంటూ నగర ప్రతిభను కొనియాడారు.

భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఇదొక సరికొత్త మైలురాయి అని, ఈ విజయంతో దేశ అంతరిక్ష కలలకు తెలంగాణ ప్రధాన చిరునామాగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణించారు. హైదరాబాద్ నగరానికి ఉన్న ఇన్నోవేషన్ శక్తికి, సాంకేతిక నైపుణ్యానికి ప్రపంచ వేదికపై మరోసారి గొప్ప గుర్తింపు లభించిందని ఆయన గర్వంగా ప్రకటించారు.

ప్రైవేట్ అంతరిక్ష రంగంలో సరికొత్త సత్తా చాటుతూ భవిష్యత్తు స్పేస్ మిషన్లకు తెలంగాణ నుండి ఒక బలమైన పునాది పడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ అద్భుతమైన రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేసిన స్కైరూట్ ఏరోస్పేస్ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు మరియు మొత్తం బృందానికి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల నుంచే గొప్ప విజయాలు సాధ్యం

- సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించడం ప్రతి ఒక్కరి బాధ్యత.
- చేగుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తా.
- మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి.






ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18: (జన సంఘర్షణ)
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడితే దేశంలోనే అత్యున్నత స్థానాలను చేరుకోవచ్చని శక్తి ( కార్మిక, ఉపాధి, శిక్షణ ఎ ఫ్యాక్టరీలు) గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు. మెదక్ జిల్లా చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం సర్ఫేస్ స్కూల్ కిడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పుడు బ్లాక్‌బోర్డు మాత్రమే కాదు, ప్రపంచాన్ని చూసే అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి చదివి ఐఐటీలు, మెడికల్, ఇంజినీరింగ్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధిస్తున్నారని చెప్పారు. చేగుంట పాఠశాల నుంచే ఇద్దరు విద్యార్థులు ఐఐటీలో ప్రవేశం పొందడం ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యం ఉండాలని, డాక్టర్, ఐఏఎస్, ఇంజనీర్ లేదా ఇతర ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. విజయవంతమైన వ్యక్తుల్లో కనిపించే ప్రధాన లక్షణం క్రమశిక్షణేనని, చదువుతో పాటు కష్టపడి పనిచేసే అలవాటు పెంపొంది ంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధికి సేవలందిస్తున్న సంకల్ప్ సంస్థను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులకు చదువుకునేందుకు సహాయం అందించడంతో పాటు, ఉన్నత విద్య కొనసాగించాలనుకునే విద్యార్థులకు అండగా నిలుస్తామని ప్రకటించడం గొప్ప సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. తన తండ్రి వెంకటస్వామి స్ఫూర్తితోనే సమాజానికి తిరిగి ఇవ్వాలనే భావన అలవడిందని మంత్రి తెలిపారు. వ్యాపారంలో విజయం సాధించిన తర్వాత పెద్దపల్లి పార్లమెంట్ నియోజకర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్, ఇతర మౌలిక వసతులు కల్పించడం ప్రారంభించానని చెప్పారు. సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించడం దాతృత్వం కాదని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కూడా నేటి కాలంలో అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. కృత్రిమ మేధ విస్తరిస్తున్న నేపథ్యంలో సంప్రదాయ ఉద్యోగాల్లో మార్పులు వస్తున్నాయని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందిస్తోందన్నారు. టంకం ద్వారా విదేశీ భాషా శిక్షణతో పాటు దేశీయ, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించడమే కాకుండా తల్లిదండ్రులను గౌరవిస్తూ మంచి విలువలతో ఎదగాలని సూచించారు. చేగుంట ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్, మేనేజింగ్ డైరెక్టర్, సంకల్ప్ సంస్థ ప్రతినిధులు, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, చేగుంట సర్పంచ్, ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కేంద్రంలో మంచు విష్ణు సందడి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18:(జన సంఘర్షణ)





ప్రముఖ సినీ నటుడు మంచు విష్ణు మెదక్‌జిల్లా లో సందడి చేశారు. ముందుగా రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ వన దుర్గ భవాని దేవస్థానంలో అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. మంచు విష్ణు వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ మంచు నాగేష్ జిల్లా పర్యాటక శోభను జిల్లాలోని టూరిజం పై తెలియ జేశారు. టూరిజం అధికారులు, బద్రత నిర్వహించారు. శనివారం మెదక్ జిల్లా ఈరోజు శనివారం ఉదయం ఏడుపాయల వన దుర్గామాత అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి అమ్మ వరి అనుగ్రహ కటాక్షం తో పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు అందజేశారు. మెదక్ పట్టణంలోని చారిత్రాత్మక ఖిల్లాను సందర్శించారు. ఖిల్లా లోని చారిత్రక నిర్మాణాలను పరిశీలిస్తూ వాటి విశిష్టత అప్పటి పూర్వపు వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత కలిగిన మెదక్ ఖిల్లాను రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటే దేశ విదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే తాను నిర్మించబోయే తదుపరి సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను మెదక్ ఖిల్లాలో చిత్రీకరించే ఆలోచన ఉందని తెలిపారు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. నేను కూడా మోహన్ బాబు ఫ్యాన్స్ అని వారి సినిమాలు పెద్ద రాయుడు తదితర సినిమాలు చూసినాను అని గుర్తు చేసారు. అనంతరం సి.ఎస్. ఐ చర్చి ని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఫాస్టర్ చే ఆశీర్వాద దీవన్లు పొందారు. అక్కడి నుండి తిరుగు హైదరాబాద్ ప్రయాణం అయినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, టూరిజం జిల్లా అధికారి రమేష్, మున్సిపల్ చైర్మన్ రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్స్ అఖిల్, హరిత, అరుణ, కో ఆప్షన్ తాహెర్, నాయకులు బొజ్జ పవన్, రాగి అశోక్, భూపతి రాజు,పబ్బులక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన, వారసత్వ సంపదకు నిలయం మెదక్ జిల్లా

- మా అధ్యక్షుడు, విలక్షణ హాలీవుడ్ నటుడు, సినీ నిర్మాత మంచు విష్ణు.
- మా అసోసియేషన్ అధ్యక్షుడు, సినీ నటుడు మంచు విష్ణుకు ఘన స్వాగతం.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18 (జన సంఘర్షణ)
శనివారం మెదక్ జిల్లాలో టూరిజం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంచు విష్ణు ఏడుపాయలకు చేరుకోగానే అదనపు కలెక్టర్ నగేష్ మొక్కను అందించి స్వాగతం పలికారు. ఏడుపాయల ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మత గుడిలోకి తీసుకెళ్లరూ.సినీ నటుడు మంచు విష్ణు ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర , ప్రాముఖ్యాన్ని అదనపు కలెక్టర్ నగేష్ మంచు విష్ణు కు వివరించారు. అనంతరం చారిత్రక నేపథ్యం కలిగిన మెదక్ ఖిల్లాను సందర్శించి దాని చరిత్రను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మెదక్ సీఎస్ఐ కేథడ్రల్ చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ. . పురాతన, వారసత్వ సంపదకు నిలయం మెదక్ జిల్లా అన్నారు. మన చరిత్ర గురించి పుస్తకాల్లో చదివాం, ఎన్నో విన్నాం కానీ చూసింది చాలా తక్కువ అని సినీ నటుడు మంచు విష్ణు పేర్కొన్నారు..మనకున్న చరిత్ర 95% ప్రపంచంలో వేరే దేశాలకు ఎవరికి లేదు అన్నారు..ఆ చరిత్రను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.. ఇక్కడున్న జిల్లా యంత్రాంగం మెదక్ జిల్లాలో ఉన్నటువంటి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ కూడా తయారు చేసినట్టు తెలిపారు. మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలతో పాటు, చారిత్రిక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి.. వాటిని కాపాడుకోవాలి.. హైదరాబాద్ నుంచి మెదక్‌కు కూతవేటు దూరంలో ఉన్న చారిత్రక పర్యాటక ప్రాంతాన్ని చూడకపోవడం సిగ్గుచేటు అనిపించింది అన్నారు. మన చరిత్రను మనం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది అన్నారు. భవిష్యత్తులో నేను నటించే సినిమాలో కానీ ప్రొడ్యూస్ చేసే సినిమాలో అయినా మెదక్ నుంచి ఒక సినిమాకు అవకాశం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ నవీన్, మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు, డి ఎస్ పి ప్రసన్న కుమార్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.







# దోస్త్ స్పెషల్ ఫేజ్ నోటిఫికేషన్ విడుదల




ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18 (జన సంఘర్షణ (
మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌లో చేరడానికి స్పెషల్ ఫేజ్ నోటిఫికేషన్ విడుదల అయ్యాందని మెదక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ ఒక్క ప్రకటనలో తెలిపారు. ఇది వరకు రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు, చేసుకున్న విద్యార్థులు ఈనెల 20 నుండి 26 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. 20 వ తేదీ నుండి 27 వరకు వెబ్ ఆప్షన్స్ ఇవ్వవచ్చునిన్నరు. ఈనెల 30వతేదీ నుండి ఆగస్టు 01 తేదీ వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని .సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు నుండి ఆగస్టు ఒక్కటి వరకు సర్టిఫికెట్లు అందజేసి కళాశాలలో జాయిన్ కావాలని తెలిపారు. కళాశాల దోస్త్ సమన్వయ కర్త సురేందర్ రావు మాట్లాడుతూ దోస్త్ లో ఇదివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేసుకొని వారు రూపాయలు 400 కట్టి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలను తెలిపాను. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోగలరని తెలిపారు.

# సరే, వారి పేర్లు కూడా యాడ్ చేసి ఫైనల్ ప్రెస్ నోట్ ఇస్తున్న రామాయంపేట మున్సిపాలిటీ

- ఆకస్మిక తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించినందుకు జరిమానా విధింపు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18(జన సంఘర్షణ)





పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత ఆధ్వర్యంలో రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, సానిటరీ జవాన్ ప్రవీణ్, పాల్గొన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా పరిశుభ్రత నిబంధనలను ఉల్లంఘించిన 2 షాపులకు రూ. 5,000/- చొప్పున మరియు 1 టిఫిన్ సెంటర్‌కు రూ. 10,000/-జరిమానా విధించడం జరిగింది. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయడం, పరిశుభ్రత లేకపోవడం, ప్లాస్టిక్ నిషేధ నిబంధనలను పాటించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత తెలిపారు. వ్యాపారస్తులు అందరూ మున్సిపల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేనిచో మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు మున్ముందు కూడా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మోహన్ నాయక్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 18 (జన సంఘర్షణ)





మెదక్ జిల్లా రామాయంపేట మండలం సుతార్ పల్లి గ్రామానికి చెందిన పులిమామిడి పోచయ్య గారు అనారోగ్య కారణంతో మరణించారు ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దూరి సునీల్ ఉప సర్పంచ్ యాదగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎరుపుల దుర్గం రాగి స్వామి శ్రీను అరుణ్ సురేష్ బాలకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ జిల్లాపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ ప్రారంభం





జల్లపల్లి, జూలై 18 (జనసంఘర్షణ):
నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలంలోని ఓల్డ్ జిల్లాపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ శకుంతల ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శకుంతల మాట్లాడుతూ.. గ్రామ పెద్దల ఆశీస్సులతో గ్రామాభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సికిందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని కలిసిన సుతార్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 18 (జన సంఘర్షణ)



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సుతార్‌పల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు బానప్పగారి.నర్సారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్యరెడ్డి, నాయకులు బిక్షపతి, సుధాకర్‌రెడ్డి, సుతార్ పల్లి గ్రామ సీనియర్ నాయకులు ఏర్పుల స్వామి, అక్కల స్వామి, సిద్ధరాములు, పులిమామిడి ఏసు తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
ఆదివారం
19 జులై 2026


# వర్షాలు తక్కువ రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి

◆ **శాస్త్రవేత్తల సూచనల ప్రకారం సాగు విధానాలు మార్చుకోవాలి.**

◆ **జిల్లాలో ఎల్ నినో వ్యవసాయ శాఖ అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచారం.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 18 (జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్ర, మంత్రి కార్మిక, ఉపాధి ,గనుల, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న మేరకు ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు చేయకుండా, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలి. అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి, కార్మిక, ఉపాధి ,గనుల, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం మెదక్ నియోజకవర్గ పరిధిలోని చేగుంట మండలంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రైతు వేదికలో ఎల్ నినో వ్యవసాయ శాఖ అవగాహన సదస్సులో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా' అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అనుకున్నంత వర్షపాత నమోదు కాలేదని భూగర్భ జలాలు వరి పంటకు అనుకూలంగా లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి ఎల్ నినో ప్రభావం ఉంటుందని రైతులకు విస్తృత ప్రచారం కల్పించిందన్నారు. అవగాహన లేమితో వరి పంటను పండిస్తున్నారని ఇప్పటికైనా ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలన్నారు. అంతకుముందు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలంటే వారికున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. కోతులు బెడద ఎక్కువగా ఉందని, ఆరుతడి పంటలపై సబ్సిడీ విషయంలో సానుకూల దృష్టితో వ్యవహరించాలని మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా రైతులు సమావేశ వేదికగా తమ వాదనలను మంత్రివర్యులకు



విన్నవించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. వరి వద్దు ప్రత్యామ్నాయ పంటలే ముద్దు అని నినాదంతో జిల్లాలో రైతులకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని ఇప్పటికే అనేక సదస్సులలో రైతులకు చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆదేశించిన మేరకు జిల్లాలోని అన్ని రైతు కేన్ వేదికలలో ఎల్ నేను అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రైతులందరూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, జిల్లా వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఫారాలు తిరిగి ఇవ్వకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం

◆ **యెండల లక్ష్మీనారాయణ**

పోతంగల్, జూలై 18 (జనసంఘర్షణ):

పోతంగల్ మండల కేంద్రంలో ఎస్ఐఆర్ ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు గడువులోపు అందజేసి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు యెండల లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, ఫారాల సమర్పణ గడువును వచ్చే నెల 3వ తేదీ వరకు పొడిగించినప్పటికీ ప్రజలు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా బీఎల్‌వోలకు ఫారాలను అందజేయాలని సూచించారు. అలా చేస్తే డిజిటలైజేషన్ ప్రక్రియ సకాలంలో



పూర్తవుతుందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై అధికంగా ఉందని, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. జొన్నలు, శనగలు, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు. అనవసరంగా అధిక పెట్టుబడులు పెట్టి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను సమర్థవంతంగా అమలు చేసి పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కల్లూరి హన్మాండ్లు (బజరంగ్), ఓమన పటేల్, సంతోష్ పటేల్, మక్కయ్య, శంకర్, విజయ్, నాగయ్య, నహీముద్దీన్, అశోక్, శ్రీనివాస్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగునీరు లేక తెలంగాణ రైతు విలవిల...

◆ **పాలకుల నిర్లక్ష్యానికి బలవుతున్న పంటలు**

పోతంగల్, జూలై 18 (జన సంఘర్షణ):





"పంటలు పండించాలా... లేక కళ్లారా ఎండిపోతున్న పంటలను చూసి కన్నీరు పెట్టుకోవాలా?" అనే దుస్థితిలో తెలంగాణ రైతులు ఉన్నారని నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం హంగర్గా ఫారం గ్రామ రైతు కిషన్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి కొరతతో ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండుముఖం పడుతున్నాయని, వర్షాలు లేకపోవడం, ప్రత్యామ్నాయంగా నీటి వనరులు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారని ఆయన వాపోయారు. "పంటలను కాపాడుకోవడానికి నీళ్లు లేవు... మా బాధలు వినే నాథుడు కూడా లేడు" అంటూ ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎన్నో ఆశలతో అప్పులు చేసి సాగు ప్రారంభించినా, ఇప్పుడు నీటి కొరత కారణంగా పంటలు చేతికొచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తమవుతోంది. సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే వేల ఎకరాల పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి హంగర్గా ఫారం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలకు అత్యవసరంగా సాగునీటి ఏర్పాట్లు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రైతుల ఆందోళనలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

# క్రీడాకారులకు నా ప్రోత్సహం తప్పక వుంటుంది

◆ **మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు అన్నారు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18: (జన సంఘర్షణ)

క్రీడాకారులకు ఎప్పుడునా ప్రోత్సహం ఎప్పటికి వుంటుందని మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు భూపతి రాజ్ తెలిపారు. క్రీడాకారులు ఎప్పుడు మా ఇంటికీ వచ్చిన తప్పకుండ సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. శనివారం రోజున మెదక్ పట్టణ ములోని ఇందిర గాంధీ స్టేడియంలో నాలుగవ తెలంగాణ రాష్ట్ర స్థాయి బాయ్స్ అండ్ గర్ల్స్ అథ్లెక్ పోటీలను మెదక్ సాయి స్టేడియంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక విచ్చేసి క్రీడల జ్యోతి ప్రజ్వలన గావించారు. విశిష్ట అతిథి మాజీ నెహ్రూ యువ కేంద్ర జాతీయ మాజీ ఉపాధ్యక్షులు పేరాల చంద్రశేఖర్ రావు జెండా ఊపి అథ్లెటిక్ పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథి రాధిక మాట్లాడుతూ.. స్టేడియం అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు అధికారుల సహకారం తీసుకుని ఇక్కడ అన్ని వసతులు క్రీడాకారులకు ఉండేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. విశిష్ట అతిథి మాట్లాడుతూ.. స్టేడియం యొక్క పురోభివృద్ధిలో భాగం పంచుకుంటానని దీనికి సంబంధించినటువంటి అకాడమీ ఏర్పాటు,






మరమ్మత్తులు విషయంలో తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని పై అధికారులతో ఖేలో ఇండియా నిధుల నుండి కూడా అవకాశాలు ఉన్నందున ఖచ్చితంగా ఈ స్టేడియం అభివృద్ధికి మరియు మరమ్మతులకు ఎంపీతో మాట్లాడి బడ్జెట్ శాంక్షన్ వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. మెదక్ డిస్టిక్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు అర్నార్తి వెంకటరమణ, కార్యదర్శి మధుసూదన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇక్కడ వసతులు సమకూర్చడంలో సహాయ సహకారాలు కావాలని ముఖ్యంగా స్టేడియం లో సింథటిక్ ట్రాక్ ప్యాచెస్ మరమ్మత్తు, డ్రైనేజీ సిస్టం మెరుగుపరచాలని వసతులు పెరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పార్థసారథి, మెదక్ స్థానిక కౌన్సిలర్లు గంగాధర్, రాగిఅశోక్, పిటి సంఘం అధ్యక్ష కార్యదర్శులు, నాగరాజు, శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా టిటి అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కె ప్రభు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, సిటిజన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు కొండల్ రెడ్డి, పి డి ఆనందం మాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులు ఎమ్మెల్యేన్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి బోస్, పిడీలు సుజాత, శ్వేత,రమేష్, రవి,వినోద్ తదితర వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షకులు వివిధ జిల్లాల నుంచి విచ్చేసినటువంటి ఇంచార్జి పాల్గొన్నారు. వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా బాలబాలికలు అండర్ 14, 16,18,20 విభాగాలలో విజేతలైన వారికి మెడల్స్ తోపాటు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ప్రతి క్రీడా పోటీని ఎంతో ప్రోత్సాహాన్ని కల్పిస్తున్నటువంటి స్థానికులకు, ముఖ్యంగా మీడియాకు అసోసియేషన్ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. అందరికీ భోజన సదుపాయాన్ని కల్పించారు. ఇక్కడ విజేతలయి నటువంటి వారందరూ జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని మెదక్ అసోసియేషన్ కార్యదర్శి మధు తెలిపారు.

# రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని కలిసిన పోతంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులు





పోతంగల్, జూలై 18 (జన సంఘర్షణ):

పోతంగల్ మండలంలో నూతనంగా ఏర్పాటైన పోతంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా వారధిగా నిలుస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, వారికి అందాల్సిన అన్ని సంక్షేమ సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పోతంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులు తమ సంఘం కార్యకలాపాలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని పోచారం భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పున్నె అర్జున్, ఉపాధ్యక్షుడు గంధపు దత్తు, కోశాధికారి సర్గు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వడ్ల సురేష్, కార్యదర్శి బ్యాగరీ విజయకుమార్, ఎర్రోళ్ల యాదవ్ రావు, కార్యవర్గ సభ్యులు ముత్యాల శ్రీకాంత్, ఎండి అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజును కలిసిన పోతంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులు

పోతంగల్, జూలై 18 (జన సంఘర్షణ):



పోతంగల్ మండలంలో నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజును బాన్సువాడలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు నూతన కమిటీ ఏర్పాటు వివరాలను ఆయనకు తెలియజేయగా, బాలరాజు సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాసుల బాలరాజు మాట్లాడుతూ, ప్రజలకు – ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే బాధ్యత జర్నలిస్టులదేనని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని నిష్పాక్షికంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లే పాత్ర పాత్రికేయులదేనని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక బాధ్యత నిర్వర్తిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రభుత్వ పరంగా అమలులో ఉన్న సంక్షేమ పథకాలు, సౌకర్యాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పున్నె అర్జున్, ఉపాధ్యక్షుడు గంధపు దత్తు, కోశాధికారి సర్గు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వడ్ల సురేష్, కార్యదర్శి బ్యాగరీ విజయకుమార్, ఎర్రోళ్ల యాదవ్ రావు, కార్యవర్గ సభ్యులు, పాకాల గజేందర్, భీమ్రావు ముత్యాల శ్రీకాంత్, ఎండి అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన

◆ **90 శాతం నమోదు పూర్తి: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్**

రుద్రూర్, జూలై 18 (జనసంఘర్షణ):




నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో ప్రత్యేక ఓటర్ నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను నమోదు చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రుద్రూర్ మండలంలో ఇప్పటివరకు సుమారు 90 శాతం ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నమోదు ప్రక్రియలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఉప సర్పంచ్ షేక్ నిస్సర్, వెంకటేష్, నజీర్ తదితరులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓటర్ నమోదు ప్రక్రియను నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడంతో నమోదు కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని స్థానికులు తెలిపారు.

## నర్సాపూర్ అసెంబ్లీ పరిధిలో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించిన బీజేపీ జిల్లా కన్వీనర్ రాగి రాములు

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18: (జన సంఘర్షణ)**




మెదక్ జిల్లా నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను భారతీయ జనతా పార్టీ ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ రాగి రాములు వివిధ మండలాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా శివంపేట్ మండలం, నర్సాపూర్ పట్టణం, నర్సాపూర్ రూరల్, హత్నూర మండలాల్లోని పలు పోలింగ్ బూతులను సందర్శించి ఎన్యుమరేషన్ పురోగతిని సమీక్షించారు. శివంపేట్ మండలంలో, నర్సాపూర్ పట్టణంలోని బూతు నెం. 279లో మొత్తం 862 ఓట్లకు గాను 583 ఓట్లు నమోదు అయ్యాయి. నర్సాపూర్ రూరల్‌లోని బూతు నెం. 196లో మొత్తం 870 ఓట్లకు గాను 660 ఓట్లు నమోదు అయ్యాయి. అలాగే బూతు నెం. 270లో మొత్తం 870 ఓట్లలో 624 ఓట్లు నమోదు చేయబడ్డాయి. హత్నూర మండలంలోని హత్నూర పట్టణంలో బూతు నెం. 224లో మొత్తం 1,076 ఓట్లకు గాను 689, బూతు నెం. 225లో మొత్తం 748 ఓట్లకు గాను 556, బూతు నెం. 226లో మొత్తం 703 ఓట్లకు గాను 468, బూతు నెం. 227లో మొత్తం 732 ఓట్లకు గాను 510 ఓట్లు ఎన్యుమరేషన్ పూర్తయ్యాయని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాగి రాములు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత బాధ్యతగా నిర్వహిస్తూ కష్టపడి పనిచేస్తున్న బీఎల్ఏ-2లకు అభినందనలు తెలిపారు. మిగిలిన ఓట్ల ఎన్యుమరేషన్‌ను కూడా తక్షణమే పూర్తి చేసి ప్రతి బూతులో 100 శాతం నమోదు జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఎలాంటి అర్హులైన ఓటరు పేరు మిగిలిపోకుండా ప్రతి ఇంటికి వెళ్లి నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాముల నాయక్, నర్సాపూర్ రూరల్ అధ్యక్షుడు నాగేష్, శివంపేట్ మండల అధ్యక్షుడు పెద్దపులి రవి, హత్నూర మండల అధ్యక్షుడు నాగ ప్రభువు,బీజేవైఎం అధ్యక్షుడు రాజేష్, బూత్ అధ్యక్షులు శ్రీశైలం, మధు, బాలరాజ్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎన్ బి ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ అరిగే ధర్మతేజ

**బీర్కూర్/జులై 18/(జన సంఘర్షణ)**






బీర్కూర్ మండల కేంద్రంలో రామాలయం ఎదురుగా ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ లో 10లక్షలు విలువచేసే నూతనంగా రోడ్డు పనులను బీర్కూరు గ్రామ సర్పంచ్ అరిగే ధర్మ తేజ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో బీర్కూరు గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, ఎమ్మార్వో సర్వీసింగ్, సొసైటీ చైర్మన్ కొల్లి గాంధీ ఉప సర్పంచ్ పరమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ రాములు వార్డు మెంబర్లు నవీన్, భాస్కర్, హైమద్, మహేష్, విజయ్ ప్రకాష్,ఆనంద్ పటేల్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న 'ప్రజావాణి' రద్దు: కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 18 (జన సంఘర్షణ):**



నిజామాబాద్ కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఈ నెల 20న తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. కీలక అంశాలపై ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో జూలై 20న జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం తిరిగి ఈ నెల 27వ తేదీ నుంచి యథావిధిగా ప్రతి సోమవారం నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## అభివృద్ధే లక్ష్యంగా ప్రతి సర్పంచ్ పనిచేయాలి

◆ **శ్వేత సూర్యకాంత్**

**కోటగిరి / జూలై 18 (జన సంఘర్షణ):**




ఎత్తొండ గ్రామాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి బలమైన పునాదని ఎత్తొండ గ్రామ సర్పంచ్ శ్వేత సూర్యకాంత్ అన్నారు. రాష్ట్ర స్థాయి మహిళా సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, శిక్షణలో నేర్చుకున్న అంశాలను తోటి సర్పంచులతో పంచుకుంటూ గ్రామాభివృద్ధికి అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందించడం ప్రతి సర్పంచ్ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, మెరుగైన రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ వసతులు, పల్లె ప్రగతి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి సర్పంచ్ కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం ద్వారా పొందిన అనుభవం గ్రామ పాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని శ్వేత సూర్యకాంత్ తెలిపారు.

# జిల్లాలో రైతులందరూ సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి

- ◆ **వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయాలి.**
- ◆ **రైతులందరూ మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి సారించాలి ,వాటిలో ఆయిల్ ఫామ్ ఒకటి .**
- ◆ **ఆయిల్ ఫాం పంటతో సమృద్ధిగా లాభాలు.**
- ◆ **మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18 (జన సంఘర్షణ)**

జిల్లాలో రైతులందరూ సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేసి సమృద్ధిగా ఆదాయం గడించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వెల్లడించారు. మెదక్ జిల్లా శంకరంపేట(ఆర్) మండలం, సూరారం గ్రామంలోలి రైతులు శ్రీ సత్యనారాయణ, రాజు, జగదీశ్ గార్ల 3 సంవత్సరాలు నిండిన ఆయిల్ పామ్ తోటను సందర్శించి తొలిసారిగా వచ్చిన ఆయిల్ పామ్ పంట కోతను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మెదక్ జిల్లాలో 2023-24 నుండి ఇప్పటివరకు 1857 ఎకరాలలోలిఆయిల్ పామ్ సాగు జరిగిందని 2026-27 సంవత్సరానికి జిల్లాకు 2500 ఎకరాల లక్ష్యం నిర్దేశించుకోవడంతో ఇప్పటివరకు 693 ఎకరాలలో రైతులు భూమి సిద్ధం చేసుకోగా, అందులో 354 ఎకరాలలో తోటలు స్థాపించడం జరిగిందని వెల్లడించారు. రైతులందరూ మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి సారించాలని, వాటిలో ఆయిల్ పామ్ ఒకటని తెలిపారు. దేశంలో ఏ పంటకు లేనివిధంగా ఆయిల్ పామ్ సాగు కొరకు చట్టం ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు. మొక్కలపై రాయితీతో పాటు, 4 సంవత్సరాల పాటు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ సొమ్మును నేరుగా రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఒక రైతుకు గరిష్ఠంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై రాయితీ సదుపాయం కల్పిస్తారని చెప్పారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 4 సంవత్సరాల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వస్తుందని .ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ.23,852/-ఉండగా. సంవత్సరానికి ఎకరానికి రూ.2,38,520/- ఆదాయం, ఖర్చులు పోను రూ.2,00,000/- వరకు నికర ఆదాయం పొందవచ్చు. అని సుదీర్ఘంగా వివరించారు. ఒక ఎకరా వరికి పట్టే నీటితో 5 ఎకరాల ఆయిల్ పామ్‌లి సాగు చేయవచ్చు. అని తెలిపారు. ఈ పంటకు మధ్యవర్తులు ఉండకుండా సంబంధిత కంపెనీ నేరుగా కొనుగోలు చేస్తుందని . దొంగలు, కోతుల బెడద లేని పంట అని వెల్లడించారు. రైతులు ముందుకు రావాలని కోరారు.మొదటి 4 సంవత్సరాలు పంట రాని సమయంలో అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చు అని వెల్లడించారు. 5 సంవత్సరాల తర్వాత కోకో, వక్క వంటి నీడను తట్టుకునే పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు





పరిశ్రమ శాఖ అధికారి శ్రీ ప్రతాప్ సింగ్ శంకరంపేట(రా) వ్యవసాయ, ఉద్యాన, వ్యవసాయ విస్తరణ అధికారులు, వీ/ం లివ్ పామ్ రిసోర్సెస్ ప్రై.లి కంపెనీ మేనేజర్ మరియు ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో ముమ్మరంగా అభివృద్ధి పనులు రూ. 3.14 కోట్లతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

- ◆ **క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎంపీ రఘురామి రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ఆదేశం**

**జన సంఘర్షణ18.07.2026-శనివారం**

ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులుజారె ఆదినారాయణ సంయుక్తంగా దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ. 3 కోట్ల 14 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ, అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని, అందుకోసమే విశ్రాంతి లేకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతున్నామని తెలిపారు. మొదటిగా నారవారిగూడెం కాలనీ, అల్లిగూడెం, ఊట్లపల్లి, మల్లాయగూడెం, అనంతారం, గాండ్లగూడెం, జెట్టివారిగూడెం, కొత్తూరు, మామిళ్ళవారిగూడెం,



పాకలగూడెం, అసుపాక గ్రామాలలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను వారు ప్రారంభించారు. అలాగే గుమ్మడివల్లి గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి నిర్మించిన వీఓ భవనంతో పాటు సీసీ రోడ్డును ప్రారంభించారు. అసుపాక గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోర్ వెల్, సీసీ రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అశ్వారావుపేటలో పర్యాటక రంగాన్ని పెంపొందించేలా నిర్మాణంలో ఉన్న కొమరం భీమ్ ఇకోపార్క్ పనులను ప్రజాప్రతినిధులు క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇదే క్రమంలో నూతన పనులకు శ్రీకారం చుడుతూ.. రమణక్కపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి, తోగ్గూడెం గ్రామంలో తాగునీటి సమస్య నివారణకై బోర్ వెల్ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపనలు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరిష్కారమయ్యే పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకూడదని, స్థానిక సమస్యలను అధికారులు వెంటనే ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నశెట్టి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మా రాంబాబు , కోల లక్ష్మి నారాయణ , ఆకుల శ్రీను, పద్దం, ప్రసాద్, బండి చెన్నారెడ్డి, మిండా హరి బాబు , శ్రీహరి, దేరంగుల ప్రసాద్, కొట్టా అనిల్ నాగ సునీత, ఎంపీడీవో రామ కోటి రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ శ్రీధర్, ఎమ్మార్వో మహాత్మా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్, జల్లిపల్లి దేవరాజు సర్పంచులు, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా మెదక్ అభివృద్ధి

- ◆ **మంచు విష్ణుని పలు ప్రాంతాల సందర్శనలో భాగస్వామిని చేస్తూ మార్గనిర్దేశం చేయాలని మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లతో పాటు జిల్లా అధికార యంత్రాంగం, స్థానిక నాయకులును ఆదేశించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.**
- ◆ **పెట్టుబడులు ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం.సినీ నటులు, ప్రముఖ వ్యాపార వేత్తలను మెదక్ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. మంచు విష్ణు రాక మెదక్‌కు ఓ కీలక పరిణామం.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18: (జన సంఘర్షణ)**

మంచు విష్ణు రాక మెదక్ ప్రాంతానికి ఓ శుభపరిణామం అని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. మంచు విష్ణు పర్యటనలో భాగంగా ఆయనకు వెన్నంటే ఉండి మెదక్ ఖిల్లా, చర్చ్‌తో పాటు ఏడుపాల దేవాలయాన్ని అదేవిధంగా మెదక్‌లో పలు ప్రాంతాలను సందర్శించటంలో సహకరించాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికతో పాటు, వైస్ చైర్మన్, అధికారులను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. గతంలో తను చేసిన ప్రణాళికలకు అనుగుణంగా అభివృద్ధిలో ఒక్కో మెట్టు ఎక్కుతూ పైకి వెళ్ళాలని, మెదక్ అభివృద్ధిలో సినీ నటులు, ప్రముఖ వ్యాపారవేత్తలు ఎవరైనా భాగస్వాములు కావొచ్చని వారికి తమ నుండి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మంచు విష్ణు చేపట్టే ఏ రకమైన అభివృద్ధిలో ఆయన




తమ అధికార యంత్రాంగం, ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. మెదక్ ప్రాంతంలో అన్ని కంపెనీలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) కింద పాఠశాలలు, తాగునీరు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని సూచించారు. తాము తమ స్వలాభం కోసం గత పాలకుల్లా ఎవరి పైన ఒత్తిడి పెట్టలేదని, గత పాలకులు కంపెనీ యజమానులను బెదిరించి వసూళ్ల పర్వం చేశారని,ప్రస్తుతం అన్ని వర్గాల వారికి పూర్తి స్వేచ్ఛ కల్పించామన్నారు. కాబట్టి కంపెనీ యజమానులు సైతం ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

## బీర్కూర్‌లో వైభవంగా వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు

**బీర్కూరు, జూలై 18 (జన సంఘర్షణ):**

బీర్కూరు మండల కేంద్రంలోని జోడి లింగాల ఆలయం ప్రాంగణంలో వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు మాలధారణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, గ్రామ సర్పంచ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆహార ఔషధాల్లో కల్తీ నిరోధకానికి కఠిన చట్టం రూపొందించాలి

◆ **రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు**

హైదరాబాద్ ,/జూలై 18 /(జన సంఘర్షణ)
ఆహార, ఔషధాల్లో కల్తీల నిరోధానికి కఠిన చట్టం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నిత్యావసరాలు, కూరగాయలు, పండ్లు, పాలు అన్నీ కల్తీ అవుతుండటంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ఆహార కల్తీ, ఔషధ నియంత్రణ చట్టం పై ఎంసీహెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు, పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వినియోగిస్తుండటంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎరువులు, పురుగు మందుల అధిక వినియోగంతో పంట ఉత్పత్తుల్లో రసాయన అవశేషాలు బయట పడుతున్నాయని, దీంతో కొన్ని దేశాలు దిగుమతులకు నిరాకరిస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో పలు రకాల ఉత్పత్తులు విక్రయిస్తున్నారని, అధిక ధరలు చెల్లించి ప్రజలు వాటిని కొనుగోలు చేస్తున్నప్పటికీ అవి నిజంగా సేంద్రియ ఉత్పత్తులేనా అనే విషయాన్ని నిర్ధారించేందుకు సరైన వ్యవస్థలు లేవని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు అమలులో ఉన్న దేశాలను సందర్శించి అక్కడి విధానాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఆయా అధ్యయనాల ఆధారంగా సమగ్ర నివేదికను రూపొందించాలని ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగా బిల్లును రూపొందించి శాసనసభలో సమగ్ర చర్చ చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. శాసనసభలో చర్చతో పాటు ప్రజల నుంచి అభిప్రాయాలు కూడా స్వీకరించాలని సూచించారు. కల్తీలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరించేందుకు విజిల్ బ్లోయర్ వ్యవస్థను, టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కల్తీల నిరోధానికి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని



ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అక్కడ నిబంధనలను అమలు చేసి, వాటి అమలులో ఎదురయ్యే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, ఎన్.శ్రీధర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బాయ్స్ అండ్ గర్ల్స్ అథ్లెటిక్ పోటీలను మెదక్ సాయి స్టేడియంలో ప్రారంభించడం జరిగింది

◆ **మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక క్రీడలను ప్రారంభించారు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 18: (జన సంఘర్షణ)
నాలుగవ తెలంగాణ రాష్ట్ర స్థాయి బాయ్స్ అండ్ గర్ల్స్ అథ్లెక్ పోటీలను మెదక్ సాయి స్టేడియంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక విచ్చేసి క్రీడల జ్యోతి ప్రజ్వలన గావించారు. విశిష్ట అతిథి మాజీ నెహ్రూ యువ కేంద్ర జాతీయ ఉపాధ్యక్షులు పేరాల చంద్రశేఖర్ రావు జెండా ఊపి అథ్లెటిక్ పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథి రాధిక మాట్లాడుతూ.. స్టేడియం అభివృద్ధికి తనవంత బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. అధికారుల సహకారం తీసుకుని ఇక్కడ అన్ని వసతులు క్రీడాకారులకు ఉండేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. విశిష్ట అతిథి మాట్లాడుతూ స్టేడియం యొక్క పురోభివృద్ధిలో భాగం పంచుకుంటానని దీనికి సంబంధించినటువంటి అకాడమీ ఏర్పాటు మరియు మరమ్మత్తులు విషయంలో తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని పై అధికారులతో ఖేలో ఇండియా నిధుల నుండి కూడా అవకాశాలు ఉన్నందున ఖచ్చితంగా ఈ స్టేడియం అభివృద్ధికి మరియు మరమ్మతులకు ఎంపీ గారితో మాట్లాడి బడ్జెట్ శాంక్షన్ వచ్చేలా కృషి చేస్తానని అన్నారు.మెదక్ డిస్టిక్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్నార్తి వెంకటరమణ మరియు కార్యదర్శి మధుసూదన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ వసతులు సమకూర్చడంలో సహాయ సహకారాలు




కావాలని ముఖ్యంగా స్టేడియం లో సింథటిక్ ట్రాక్ ప్యాచెస్ మరమ్మత్తు మరియు డ్రైనేజీ సిస్టం మెరుగుపరచాలని వసతులు పెరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పార్థసారథి మెదక్ స్థానిక కౌన్సిలర్లు గంగాధర్ రాగిఅశోక్ పిటి సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా టిటి అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కె ప్రభు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత సిటిజన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు కొండల్ రెడ్డి, పి డి ఆనందం మాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులు ఎమ్మెల్యేన్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి బోస్ పిడీలు సుజాత, శ్వేత,రమేష్, రవి,వినోద్ తదితర వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షకులు వివిధ జిల్లాల నుంచి విచ్చేసినటువంటి ఇన్చార్జెస్ పాల్గొన్నారు.వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా బాలబాలికలు అండర్ 14, 16,18,20 విభాగాలలో విజేతలైన వారికి మెడల్స్ తోపాటు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ప్రతి క్రీడా పోటీని ఎంతో ప్రోత్సాహాన్నికల్పిస్తున్నటువంటి స్థానికులకు ముఖ్యంగా మీడియాకు అసోసియేషన్ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. అందరికీ భోజన సదుపాయాన్ని కల్పించారు. ఇక్కడ విజేతలయి నటువంటి వారందరూ జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని మెదక్ అసోసియేషన్ కార్యదర్శి మధు తెలిపారు.

# రాజకీయ పార్టీలకు సర్ ప్రక్రియ సవాల్‌గా మారింది

నిజామాబాద్/జూలై 18/(జన సంఘర్షణ)
నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియ రాజకీయ పార్టీలకు సవాల్‌గా మారింది. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తుండగా, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు కూడా ప్రతి కాలనీ, గ్రామంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఓటర్లతో దరఖాస్తు ఫారాలు నింపిస్తున్నారు.
తమ పార్టీకి చెందిన ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో కొనసాగేందుకు, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసే బాధ్యతను పార్టీల బీఎల్ఏలకు అప్పగించినట్లు సమాచారం. నాయకులు స్వయంగా గల్లీ గల్లీ తిరుగుతూ ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, ూ×= ప్రక్రియ గడువును పొడిగించడం రాజకీయ పార్టీలకు కొంత ఊరటనిచ్చింది. అయినప్పటికీ, ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు సుమారు 50 శాతం మేర మాత్రమే ప్రక్రియ పూర్తైనట్లు తెలుస్తోంది. మిగిలిన ప్రక్రియను గడువులోపు పూర్తి చేయడానికి అధికారులు, రాజకీయ పార్టీలు వేగం పెంచుతున్నాయి.



# బహుదూర్ గూడలో ఉద్రిక్తత

◆ **డిసిపి తోపాటు సిఐ, ఎస్సై లపై కారం చల్లి కుర్చీలు విడచిన రైతులు**



హైదరాబాద్/జూలై 18/(జన సంఘర్షణ)
హైదరాబాద్ శంషాబాద్ మండలం బహుదూర్ గూడ లో శనివారం ఉద్రిక్తత మరోసారి చోటుచేసుకుంది. 650 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది రైతులు 150 ఎకరాలు కబ్జా చేసుకుని సాగు చేసుకుంటుండగా, మరి కొంతమంది వెంచర్లు వేసుకోవడానికి ప్రయత్నించడంతో హైడ్రా అధికారులు శనివారం ఆ స్థలం చుట్టూ కంచె వేయడానికి ప్రయత్నిస్తుండగా అక్కడనే దీక్ష చేస్తున్న రైతులు ఒకేసారి అక్కడికి వచ్చిన పోలీసులపై కారం చల్లి, కుర్చీలను వారిపై విసిరారు. ఈ ఘటనలో డిసిపి యోగేష్ గౌతమ్ తో పాటు సీఐలకు, ఎస్ఐలకు కళ్ళల్లో కారంపొడి కొద్దిసేపు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతులు రెచ్చిపోయి ఇష్ట రాజ్యంగా కుర్చీలను పోలీసులపై విసిరారు. కొంతమంది మీడియా వారిపై కూడా కుర్చీలు విసిరడంతో కొంతమందికి గాయాలయ్యాయి. సాగు చేసుకోవడానికి తమకు న్యాయం చేయాలంటూ స్థానికులు ఆందోళన చేపట్టారు. ఉద్రిక్తత దారితీసింది. పెద్ద ఎత్తున పోలీసు బలగాలు రంగంలోకి దిగి వారికి మద్దతిస్తున్న రాజకీయ నాయకులను అదుపులో తీసుకొని, రైతులను చదరగొట్టారు. ఈ ఘటనను డిజిపి సివి ఆనంద్ సీరియస్ గా తీసుకున్నారు. పోలీసులపై కారం చల్లిన వారిపై చట్టపరమైన చర్యల కోసం పోలీసు యంత్రాంగం.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.. లబ్ధిదారులకు రూ.1.80 లక్షల ఆర్థిక సాయం

కోటగిరి/, జూలై 18/ (జన సంఘర్షణ):



నిజామాబాద్ జిల్లా కోటగిర మండలంలోని యాద్గార్‌పూర్, ఏక్లాస్‌పూర్, జల్లపల్లి ఫారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాద్గార్‌పూర్ గ్రామానికి రూ. 55 వేల, ఏక్లాస్‌పూర్ గ్రామానికి రూ. 60 వేల, జల్లపల్లి ఫారం గ్రామానికి రూ. 60 వేల చొప్పున మొత్తం రూ. 1,80,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్, మిర్జాపూర్ సాయన్న, దాదు పటేల్, ముల్వర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 18 రోజుల పసికందును నేలకేసి కొట్టి చంపిన కన్నతండ్రి..

◆ **దారుణ ఘటనతో కలిచివేత**



కామారెడ్డి/జూలై 18 (జన సంఘర్షణ):
రాష్ట్రంలో చిన్నారులపై జరుగుతున్న అమానుష ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలో ఎనిమిది నెలల చిన్నారిపై జరిగిన దారుణ ఘటన మరువకముందే, సంగారెడ్డి జిల్లా జోగిపేటలో మరో హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది. ప్రేమ వివాహం చేసుకున్న కృష్ణ, గౌరమ్మ దంపతుల మధ్య కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం భార్యతో తీవ్ర వాగ్వాదానికి దిగిన కృష్ణ, తల్లి ఒడిలో పాలు తాగుతున్న కేవలం 18 రోజుల పసికందును బలవంతంగా లాక్కొని నేలకేసి కొట్టినట్లు సమాచారం. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన శిశువును కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు కృష్ణను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కుటుంబ కలహాలే ఈ దారుణానికి కారణమా? లేక మరేదైనా నేపథ్యం ఉందా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. కన్నతండ్రి చేతుల్లోనే కేవలం 18 రోజుల పసికందు ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.

# కల్లూరు పాఠశాలలో యూకేజీ చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం..

◆ **విద్యారంభానికి ఘన శ్రీకారం**

పోతంగల్/జూలై 18 (జన సంఘర్షణ):




చదువుల తల్లి సరస్వతీ దేవి ఆశీస్సులతో చిన్నారుల విద్యాభ్యాసానికి శుభారంభం పలికిన హృద్యమైన కార్యక్రమం నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. యూకేజీ విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, చిన్నారుల చేత బియ్యంలో తొలి అక్షరాలు దిద్దించి విద్యారంభానికి శ్రీకారం చుట్టించారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా విద్యార్థులకు స్లేట్లు, బలపాలు, మిఠాయిలను పంపిణీ చేసి విద్యాభ్యాసంపై ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించారు. “పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రాథమిక విద్యే బలమైన పునాది” అని ప్రధానోపాధ్యాయులు పేర్కొంటూ, తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంరెడ్డి, ఉప సర్పంచ్ దశరథ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారుల చిరునవ్వులు, తల్లిదండ్రుల ఆనందం మధ్య అక్షరాభ్యాస కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# రాష్ట్ర స్థాయి సర్పంచ్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన ఎత్తోండ సర్పంచ్ శ్వేత సూర్యకాంత్

◆ **గ్రామాభివృద్ధికి కొత్త ఆలోచనలతో ముందుకు సాగుతాం: సర్పంచ్ శ్వేత.....**

నిజామాబాద్ బ్యూరో / జూలై 18 / (జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తోండ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్వేత సూర్యకాంత్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సర్పంచ్‌ల ప్రత్యేక శిక్షణ కార్య క్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి మరోసారి తన ప్రతిభను చాటు కున్నారు. హైదరాబాద్‌లోని లిమర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్ఆర్డీ)లిలో ఈ నెల 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా నుంచి ఎంపికైన సర్పంచ్‌లలో ఆమె ఒకరుగా పాల్గొన్నారు. గ్రామపంచాయతీ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగంలో పారదర్శకత, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ వంటి కీలక అంశాలపై నిపుణులు, ఉన్నతాధికారులు సర్పంచులకు సమగ్ర శిక్షణ అందించారు. మూడు రోజుల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన శ్వేత సూర్యకాంత్‌కు ముగింపు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ధృవీకరణ పత్రాన్ని అందజేసి అభినందించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేత సూర్యకాంత్ మాట్లాడుతూ, “శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ఎత్తోండ గ్రామ అభివృద్ధికి వినియోగిస్తాను. గ్రామ ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడం నా బాధ్యత. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు సర్పంచుల సామర్థ్యాన్ని పెంచి గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది వేస్తాయి” అని పేర్కొన్నారు. గ్రామ పాలనలో ఆధునిక విధానాలను అమలు చేస్తూ, ప్రజల సహకారంతో ఎత్తోండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, శిక్షణ నిర్వాహకులు, అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# దృశ్యం స్టైల్‌లోతప్పించుకోవాలనుకుంది... పోలీసుల తెలివికి చిక్కింది!

- బెడిసి కొట్టిన 'దృశ్యం' సినిమా ప్లాన్
- 48 గంటల్లోనే కేసు ఛేదించినలిలి భిక్కనూర్ పోలీసులు.. చోరీ సొత్తు పూర్తి స్వాధీనంలి

కామారెడ్డి, జూలై 18 (జన సంఘర్షణ):
'దృశ్యం' సినిమా తరహాలో పోలీసులను తప్పుదారి పట్టించి తప్పించుకోవాలన్న ఓ మహిళా నిందితురాలి ప్రయత్నం చివరకు బెడిసి కొట్టింది. శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక ఆధారాలతో భిక్కనూర్ పోలీసులు కేవలం 48 గంటల్లోనే కేసును ఛేదించి, చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదును పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, జంగంపల్లి గ్రామానికి చెందిన దొడ్ల స్వామి ఇంట్లో ఈ నెల 16న చోరీ జరిగింది. స్వామి దంపతులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో, ఇంట్లో భద్రపరిచిన 6 తులాల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి వస్తువులు, నగదు అపహరణకు గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో నిందితురాలిగా తేలిన దొడ్లె లత, తాను సంఘటన జరిగిన సమయంలో కామారెడ్డిలో ఉన్నానని చెప్పి, బస్సు టికెట్లు, షాపింగ్ బిల్లులు చూపిస్తూ పోలీసులను నమ్మించే ప్రయత్నం చేసింది. 'దృశ్యం' సినిమా తరహాలో అలీబీ సృష్టించినా, పోలీసుల సాంకేతిక విచారణ ముందు ఆమె ఎత్తుగడలు నిలవలేదు. కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో, భిక్కనూర్ సీఐ జె. నరేష్ నేతృత్వంలోని బృందం సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, ఇతర కీలక సమాచారాన్ని విశ్లేషించి నిందితురాలి అబద్ధాలను బట్టబయలు చేసింది.



అనంతరం ఆమెను అరెస్ట్ చేసి, చోరీ సొత్తును పూర్తిగా రికవరీ చేశారు. ఈ కేసును వేగంగా ఛేదించిన సీఐ జె. నరేష్, ఎస్ఐ అనిల్, ఏఎస్ఐ వెంకటరావు, సిబ్బంది శ్రీకాంత్, కిషన్ గౌడ్, బాలకృష్ణలను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు.

# విద్యార్థినులపై లైంగిక వేధింపులు..


- ఇద్దరు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులపై వేటు

బాన్సువాడ/జూలై 18 (జన సంఘర్షణ):
బాన్సువాడ మండలం కొత్తబాద్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన, లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఇద్దరు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను విధుల నుంచి శాశ్వతంగా తొలగించారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. విద్యార్థినుల ఫిర్యాదు మేరకు పవన్, గోపాల్ అనే ఇద్దరు ఒప్పంద ఉపాధ్యాయులు తమను లైంగికంగా వేధిస్తున్నారని 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించారు. అనంతరం ఉన్నతాధికారులకు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదు అందుకున్న వెంటనే డీసీపీవో ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టగా, ఆరోపణలు నిజమని తేలినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో జిల్లా విద్యాధికారి మల్లికార్జున్ ఇద్దరు ఉపాధ్యాయులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనపై పాఠశాల ప్రిన్సిపాల్ కమల్ కిషోర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఇద్దరు ఉపాధ్యాయులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారం బయటకు రాకుండా కొందరు సద్దుమణిగేలా ప్రయత్నించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఆ అంశంపై కూడా విద్యాశాఖ దృష్టి సారించినట్లు సమాచారం.బాధిత విద్యార్థినులకు న్యాయం జరిగేలా పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



కామారెడ్డి బ్యూరో./జులై 18/( జన సంఘర్షణ)
ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రణాళికల రూపకల్పనకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, సాగునీరు, విద్యుత్ రంగాల్లో తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జిల్లా ఇంచార్జి మంత్రి నేతృత్వంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా సమావేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులపై చర్చించి, ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో అవసరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, డిఎంహెచ్వో వెంకట్, నగర డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , జి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హసన్‌పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని డిపో మేనేజర్‌కు వినతి...

నిజాంసాగర్/ జుక్కల్/జూలై 18/(జన సంఘర్షణ)



మహమ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామానికి గతంలో మాదిరిగానే ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బోయిని హరిన్ కుమార్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో హసన్‌పల్లి గ్రామ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, వృద్ధులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.గత 60 సంవత్సరాలుగా కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హసన్‌పల్లి గ్రామం మీదుగా హెడ్‌స్లూయిస్ వరకు రాకపోకలు సాగించేదని గ్రామ పెద్దలు తెలిపారు. ప్రస్తుతం బస్సు హసన్‌పల్లి గ్రామం వరకు నడపాలని గ్రామ ప్రజలు కోరుతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. బస్సు గ్రామంలోకి రాకపోవడంతో విద్యార్థులు ఎల్లారెడ్డి పాఠశాలకు వెళ్లేందుకు సుమారు 2 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును హసన్‌పల్లి గ్రామం వరకు నడిపి గ్రామ ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటరాములు, వీఎస్ఎస్ చైర్మన్ మంగలి రాములు, నాయకులు హరిజన్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లో జైనూర్ విద్యార్థిని సత్తా...

- 451 మార్కులతో సుమయ ఫాతిమా ప్రతిభ..
- వైద్య విద్యకు మరో అడుగు.....




కొమురం భీమ్/జూలై 18/( జన సంఘర్షణ)
: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని సుమయ ఫాతిమా నీట్--2026 పరీక్షలో 451 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్షలో మంచి మార్కులు సాధించడంతో స్థానికులు, విద్యావేత్తలు ఆమెను అభినందిస్తున్నారు. సుమయ ఫాతిమా ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు జైనూర్‌లోని కేరళ గ్రామర్ పాఠశాలలో చదివింది. అనంతరం పదో తరగతిని ఆదిలాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పూర్తి చేసి, ఇంటర్మీడియట్‌ను చైతన్య జూనియర్ కళాశాలలో అభ్యసించింది. వైద్య విద్య లక్ష్యంగా నీట్--2026 పరీక్షకు హాజరైన ఆమె 451 మార్కులు సాధించింది. ఈ ఫలితంతో వైద్య విద్యలో ప్రవేశానికి మంచి అవకాశాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మారుమూల మండలమైన జైనూర్ నుంచి నీట్‌లో మంచి మార్కులు సాధించిన సుమయ ఫాతిమాను స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

- లబ్ధిదారులకు రూ.1.80 లక్షల ఆర్థిక సాయం

కోటగిరి/, జూలై 18/ (జన సంఘర్షణ):



నిజామాబాద్ జిల్లా కోటగిర మండలంలోని యాద్గార్‌పూర్, ఏక్లాస్‌పూర్, జల్లపల్లి ఫారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) చెక్కులను మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాద్గార్‌పూర్ గ్రామానికి రూ.55 వేల, ఏక్లాస్‌పూర్ గ్రామానికి రూ.60 వేల, జల్లపల్లి ఫారం గ్రామానికి రూ.60 వేల చొప్పున మొత్తం రూ.1,80,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ మాట్లాడుతూ..ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్, మిర్జాపూర్ సాయన్న, దాదు పటేల్, ముల్వర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటగిరిలో క్రికెట్ కిట్ల పంపిణీ

- యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యం: బీజేపీ బాన్సువాడ ఇన్‌చార్జ్, ఎన్నారై శశాంక్

కోటగిరి, జూలై 18 (జన సంఘర్షణ):



గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, వారిని ఆరోగ్యవంతమైన జీవన విధానం వైపు మళ్లించాలనే లక్ష్యంతో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని అంబం గల్లీకి చెందిన చిన్నారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ బాన్సువాడ ఇన్‌చార్జ్, ఎన్నారై శశాంక్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువత క్రీడలను అలవర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక వికాసంతో పాటు క్రమశిక్షణ కూడా పెంపొందుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి విద్య, క్రీడలు, సామాజిక అభివృద్ధికి ట్రస్ట్ కృషి కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు యముల నవీన్, పత్తి సతీష్, సీతారాం నాయక్, మాజీ వార్డు సభ్యుడు దభాస్ మహేష్, దుబాయ్ సాయిలు తదితరులు పాల్గొని చిన్నారులకు క్రికెట్ కిట్లు అందజేసి వారిని ప్రోత్సహించారు. కార్యక్రమం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## నిన్నటి ఎస్సీ ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశ నిర్ణయాల అనంతరం సీఎం, డిప్యూటీ సీఎంను కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

హైదరాబాద్/జూలై 18 (జన సంఘర్షణ):



నిన్న జరిగిన ఎస్సీ ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అనంతరం జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, దళితుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని వారు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
ఆదివారం
19 జులై 2026

# వర్షాలు సమృద్ధిగా కురవాలని కోటగిరి ముక్తేశ్వరాలయంలో ప్రత్యేక జలాభిషేకాలు


కోటగిరి, జూలై 18 (జన సంఘర్షణ):



వానాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ కోటగిరి మండల కేంద్రంలోని బ్రాహ్మణ గల్లీలో ఉన్న శ్రీ ముక్తేశ్వర శివాలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక జలాభిషేకాలు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం గ్రామస్తులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం గంగాజలాలతో జలాభిషేకం చేసి, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ జోషి మాట్లాడుతూ, "ప్రతి ప్రాణికి నీరే జీవాధారం. అందుకే సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని పరమేశ్వరుడిని ప్రార్థిస్తూ మూడు రోజుల పాటు జలాభిషేకాలు నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వరి జోషి, శివాలయ ప్రధాన అర్చకులు దత్తాత్రేయ కులకర్ణి, అనిల్ కులకర్ణి, సిద్దూ, నూకల రమేష్‌తో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## మూడు వారాల్లో 559 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

- 31 మందికి జైలు శిక్ష.. రూ.52.80 లక్షల జరిమానా
- మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు : పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్...





PRESS NOTE

పోలీస్ కమిషనర్ కార్యాలయం
నిజామాబాద్
తేది : 18-07-2026

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన 3 వారాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ 559 కేసులు నమోదు , 52,80,000/- జరిమానా , 31 మందికి వారం రోజులు జైలు శిక్ష విధించిన సంబంధిత కోర్టులు : పోలీస్ కమిషనర్ వెల్లడి

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన 3 వారాలలో డ్రంకన్ డ్రైవ్ లో 559 మంది పట్టు బడగా వారిని నిజామాబాదు , బోధన్ మరియు అర్మూర్ కోర్టులలో వారిని హాజరు పర్చగా ఇందులో 31 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని మిగిలిన వారికీ 52,80,000/- జరిమానా విధించనైనది. కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తములో త్రాగి వాహనములు నడిపి పోలీస్ వారికి పట్టుబడటం జరుగుచున్నది, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగముగా తేది:29-06-2026 నుండి తేది:17-07-2026 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 559 కేసుల నమోదు చేయడం జరిగింది.

🔷గౌరవనీయులు నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్,. గారు కింది గమనికలు తెలియజేయడం జరిగింది.

1) ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు
2) వాహనాదారులు వాహనానికిసంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోగలరు.
3) డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడును
4) మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదు.
5) మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్ మరియు వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదు.
6) ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడును
7) మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ - 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడును.
అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడును.

ఇట్లు
పోలీస్ పి.ఆర్.ఓ
పోలీస్ కార్యాలయం
నిజామాబాదు

నిజామాబాద్ ప్రతినిధి / జూలై 18 / (జన సంఘర్షణ)

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో గత మూడు వారాల్లో మొత్తం 559 కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ వెల్లడించారు. ఈ కేసుల్లో నిందితులను నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ కోర్టుల్లో హాజరుపరచగా, 31 మందికి వారం రోజుల జైలు శిక్ష విధించగా, మిగిలిన వారికి కలిపి రూ.52.80 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జూన్ 29 నుంచి జూలై 17 వరకు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించగా ఈ కేసులు నమోదయ్యాయి. అధిక సంఖ్యలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడుతున్న నేపథ్యంలో ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కమిషనర్ సూచించారు.

1పోలీస్ కమిషనర్ సూచనలు......
2మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దు.
3వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలి.
4డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ ఆరు నెలల పాటు సస్పెండ్ చేయబడుతుంది.
5మద్యం మత్తులో ప్రమాదం జరిగితే బీమా (ఇన్సూరెన్స్) ప్రయోజనాలు లభించకపోవచ్చు.
6మైనర్లు మద్యం సేవించి వాహనం నడిపితే మైనర్‌తో పాటు వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారు.
7ఒకటి కంటే ఎక్కువసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలు శిక్ష తప్పదు.
8మోటార్ వెహికిల్స్ (సవరణ) చట్ట--2019 ప్రకారం మొదటిసారి పట్టుబడితే రూ.10,000 జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండూ, రెండోసారి పట్టుబడితే రూ.15,000 జరిమానా లేదా జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉందని కమిషనర్ హెచ్చరించారు.
9ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మద్యం సేవించినప్పుడు ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను వినియోగించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# అందెశ్రీ నా ఆత్మబంధువు.. ఆయన గళం తెలంగాణ ఆత్మకు ప్రతిధ్వని

- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్/జూలై 18/(జన సంఘర్షణ):

ప్రజాకవి అందెశ్రీ కేవలం ఒక కవి, గాయకుడు లేదా తెలంగాణ ఉద్యమకారుడు మాత్రమే కాదని, తనకు ఆయన ఒక ఆత్మబంధువని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి భావోద్వేగంగా పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, "అందెశ్రీ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు కవిగా, గాయకుడిగా, ఉద్యమకారుడిగా పరిచయం ఉండొచ్చు. కానీ నాకు మాత్రం ఆయన ఉద్యమ సహచరుడే కాదు.. ఒక ఆత్మబంధువు. ఆయన గానంలో ఉన్న గొప్పతనం, ఆయన గళంలో ఉన్న స్ఫూర్తి తెలంగాణ ఆత్మకు ప్రతిధ్వని. ఆయన రాసిన ప్రతి పదం ప్రజల హృదయాలను తాకింది. ఉద్యమ కాలంలో ఆయన పాటలు తెలంగాణ సమాజంలో చైతన్యాన్ని నింపాయి" అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పోరాటంలో అందెశ్రీ రచనలు, గీతాలు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయని, ఆయన సాహిత్యం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని సీఎం కొనియాడారు. అందెశ్రీ తెలుగు సాహిత్యానికి, తెలంగాణ సంస్కృతికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, ఆయన వంటి మహనీయులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాహితీవేత్తలు, కళాకారులు అందెశ్రీ సేవలను ప్రశంసిస్తూ ఆయనకు ఘనంగా అభినందనలు తెలిపారు.



## మునుకుంట్ల ప్రేమికుల మృతి ఘటనలో ట్విస్ట్..!

నల్లగొండ జిల్లా/జూలై 18/ (జన సంఘర్షణ)



నల్లగొండ జిల్లా: కట్టంగూర్ మండలం మునుకుంట్ల గ్రామంలో 24 గంటల వ్యవధిలో చోటుచేసుకున్న ఇద్దరు యువతీయువకుల మరణాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముందుగా అనుమానాస్పద పరిస్థితుల్లో యువతి మృతి చెందగా, మరుసటి రోజే ఆమెతో ప్రేమలో ఉన్నట్లు చెబుతున్న యువకుడు ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ రెండు ఘటనల మధ్య ఏమైనా సంబంధం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.. వివరాల ప్రకారం.. మునుకుంట్ల గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రసన్న (23) శుక్రవారం అనుమానాస్పద పరిస్థితుల్లో ఉరికి వేలాడుతూ కనిపించింది. కుటుంబ సభ్యులు ఆమెను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీ ప్రసన్న సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతోంది. ఆమె మృతిపై కుటుంబ సభ్యులు అదే గ్రామానికి చెందిన చరణ్ అనే యువకుడిపై అనుమానాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. గత కొంతకాలంగా లక్ష్మీ ప్రసన్న, చరణ్ ఇద్దరూ ప్రేమించుకుంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు అయితే, ప్రసన్న మృతి ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న సమయంలోనే శనివారం ఉదయం చరణ్ గ్రామ శివారులో తాటి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలిసి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. వరుసగా 24 గంటల్లో ఇద్దరు యువతీయువకులు ప్రాణాలు కోల్పోవడంతో మునుకుంట్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. అయితే, లక్ష్మీ ప్రసన్న మృతి, చరణ్ ఆత్మహత్య ఘటనలకు పరస్పర సంబంధం ఉందా? ప్రేమ వ్యవహారమే ఈ విషాదానికి కారణమా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.

## బోధన్‌లో 194 గ్రాముల గంజాయి స్వాధీనం

బోధన్, జూలై 18 (జన సంఘర్షణ):



బోధన్ పట్టణ శివారులోని ఓ గార్డెన్ సమీపంలో నిర్వహించిన వాహనాల తనిఖీల సందర్భంగా పోలీసులు 194 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బోధన్‌కు చెందిన షేక్ కమ్రాన్ అనే వ్యక్తి వద్ద గంజాయి లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక విచారణలో నిందితుడు మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయిని తీసుకొచ్చినట్లు వెల్లడైందని పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు బోధన్ సీఐ వెంకట నారాయణ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని, మాదకద్రవ్యాల వ్యాపారంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకట నారాయణ హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట..

- ఫిక్కీ మహిళా విభాగానికి వెయ్యి గజాల స్థలం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్/జూలై 18/(జన సంఘర్షణ):





రాష్ట్రంలో మహిళా సాధికారతను మరింత బలోపేతం చేయడానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొంటూ, భారతీయ పరిశ్రమల సమాఖ్య మహిళా విభాగం ప్రధాన కార్యాలయ నిర్మాణం కోసం హైదరాబాద్‌లోని శిల్పారామం సమీపంలో వెయ్యి గజాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఫిక్కీ ఎఫ్ఎల్‌వో 25వ వార్షికోత్సవం సందర్భంగా ఎంసీఆర్ హెచ్ఆర్డీ సంస్థలోని బోధి పెవిలియన్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. 2027 నాటికి ఫిక్కీ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న నేపథ్యంలో సంస్థ చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రతినిధులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, హైటెక్ సిటీ–సీఐఐ కార్యాలయం మధ్యలో ఫిక్కీ ఎఫ్ఎల్‌వో కార్యాలయం ఏర్పడితే ఆ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు. అదేవిధంగా, ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో ఫిక్కీ భాగస్వామ్యం కావాలని కోరిన సీఎం, ఫిక్కీ ప్రధాన కార్యాలయం కోసం ఒక ఎకరం స్థలం కూడా కేటాయిస్తామని ప్రకటించారు. ప్రపంచ ప్రఖ్యాత ఫార్చ్యూన్--500 కంపెనీలను భారత్ ఫ్యూచర్ సిటీలో స్థాపించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఫిక్కీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌ను ప్రస్తావిస్తూ, మహిళల ఆర్థిక సాధికారత కోసం మరో ప్రత్యేక పారిశ్రామిక పార్క్ అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. "మహిళలు ఆర్థికంగా బలపడితేనే రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి చెందుతుంది. మహిళల పురోగతి సమాజ అభ్యున్నతికి బాటలు వేస్తుంది" అని సీఎం అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, వారి సమస్యలు, అవసరాలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే, వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా వ్యాపారవేత్తలను గుర్తిస్తూ ప్రతి ఏడాది ఫిక్కీ ఆధ్వర్యంలో అవార్డులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు, ఫిక్కీ ఎఫ్ఎల్‌వో జాతీయ అధ్యక్షురాలు పూజా గార్గ్, హైదరాబాద్ చైర్‌పర్సన్ సీతా రెడ్డి గడ్డం, పలువురు మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co